| **Headlines:** Husys Consulting Listed in NSE EMERGE | |
|---|---|
| **Source:** Andhra Jyoti | **Date:** 29 September 2016 |

# ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో హుసిస్ కన్సల్టింగ్ నమోదు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)కి చెందిన ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్ 'ఎన్ఎస్ఇ ఎమర్జ్'లో తెలంగాణకు చెందిన హుసిస్ కన్సల్టింగ్ లిమిటెడ్ లిస్టయింది. ఈ ప్లాట్‌పామ్‌పై నమోదైన తొలి తెలంగాణ కంపెనీ హుసిస్ కావడం విశేషం. అంతేకాకుండా ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో లిస్టయిన తొలి హెచ్ఆర్ కన్సల్టింగ్ కంపెనీ కూడా ఇదే. హుసిస్ కన్సల్టింగ్ తొలి పబ్లిక్ ఇష్యూ ఈ నెల 9వ తేదీన ప్రారంభమై 19వ తేదీన ముగిసింది. ఈ ఇష్యూ విలువ 4.19 కోట్ల రూపాయలు. ఒక్కో షేరు ధర 69 రూపాయలుగా నిర్ణయించారు. ఈ ఇష్యూ మూడు రెట్లకు పైగా సబ్‌స్క్రైబ్ అయింది.